ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
గురువారం 01-05-2025


### ఎసెస్సి ఫలితాల్లో సత్తా చాటిన మహాత్మా జ్యోతీబా పూలే

# గురుకుల విద్యార్థులు

**దామెర, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):** ఎస్ఎస్సి ఫలితాల్లో మహాత్మా జ్యోతీబా పూలే గురుకుల విద్యార్థులు సత్తా చాటారు. ఎసెస్సీ-2025 పరీక్షా ఫలితాల్లో ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ధీటుగా ప్రభుత్వ గురుకుల పాఠశాలల విద్యార్థులు తమ సత్తా చాటారు.

ఈ సందర్భంగా దామెర మండల పరిధిలోని పలు ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లోని విద్యార్థులు తమ ప్రతిభతో ఉత్తమ ఫలితాలను సాధించారు. ఇందులో మండలంలోని ఒగ్లాపూర్ గ్రామంలోని ఎస్వీఐటీ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలోని మహాత్మా జ్యోతీబా పూలే గురుకుల(బాలుర) పాఠశాల విద్యార్థి జంగిలి సిద్దార్థ 558 మార్కులను సాధించాడు. ఈ క్రమంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, బోధించిన ఉపాధ్యాయులను పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.యాదగిరి అభినందించారు. దామెర మండలంలోని ప్రైవేట్ విద్యా సంస్థల విద్యార్థులు సాధించిన అధిక మార్కుల కంటే ప్రభుత్వ గురుకుల విద్యార్థులు అత్యధిక స్కోర్ సాధించారు.



### సీఎంఆర్ అనుమతులు

# పొందేదెలా?

**మంచిర్యాల, ఏప్రిల్ 29:** జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ధాన్యాన్ని సీఎంఆర్ (కస్టమ్‌మిల్లింగ్‌రైస్) కోసం అధికారులు రైస్ మిల్లులకు పంపుతారు. గతంలో సీఎంఆర్‌కింద ధాన్యం పొందినమిల్లర్లు పెద్దమొత్తంలో వాటిని పక్కదారి పట్టించగా, పరిశీలించిన జిల్లా ఉన్నతాధి కారులు సంబంధిత రైస్‌మిల్లులపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. గత సంవత్సరం నుంచి కేసులు ఎదుర్కొంటున్న మిల్లులకు సీఎంఆర్ కోటాను అధికారులు నిలిపివేశారు. ప్రస్తుతం యాసంగి సీజన్‌కు సంబంధించి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు చేపడుతున్నారు. రైతులనుంచి సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాల్సి ఉంది. ఈ ఏడాది ఎలాగైనా సీఎంఆర్ పొందాలనే ఉద్దేశంతో మిల్లర్లు శథవిధాలా ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది.

- జోరుగా రైస్ మిల్లర్ల పైరవీలు? - గతంలో 25 మిల్లులపై క్రిమినల్ కేసులు - ఈయేడు ధాన్యం ఇచ్చేందుకు అధికారుల ససేమిరా



### రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా

# ధాన్యం కొనుగోలు చేయాలి

- రైతులు ఆందోళన చెందవద్దు
- రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం
- రైస్ మిల్లర్లు రైతులకు ఇబ్బంది పెట్టవద్దు
- పంచాయతీరాజ్,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

7 లో..

# 100 శాతం ఉత్తీర్ణతతో ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాల

**కేసముద్రం ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి ప్రతినిధితో:** చదువుకు పేదరికం అడ్డు కాదు అనే దృఢ సంకల్పంతో ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న లింగాల త్రివేణికి నేడు ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో తన ప్రతిభను చాటి తల్లిదండ్రుల కష్టాన్ని వృధా చేయకుండా 546 మార్కులతో మండల స్థాయి మార్కులను సాధించింది. ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలో 100% ఉత్తీర్ణతతో మరియు ఐదుగురికి 500 మార్కుల పైగా మార్కులు సాధించి ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాల ఎదిగిన తీరు మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని ప్రధానోపాధ్యాయుడు మరియు



ఉపాధ్యాయులు ఈ సందర్భంగా ఆనందాన్ని వ్యక్తపరిచారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

**ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి. ఏకే తండా దేవాలయంలో ప్రత్యేక పూజలు**

**దేవాలయానికి మైక్ సెట్ బహూకరణ**

**రాయపర్తి, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి** ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఏ . కే తండా గ్రామంలో హనుమాన్ దేవాలయంలో స్థానిక హనుమాన్ భక్తులు వినతి మేరకు వారి దేవాలయమునకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మైక్ సెట్ ను అందిస్తా అని హామీ ఇచ్చి బుధవారం వారికి అందించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొని, ప్రత్యేక పూజలు చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మునవత్ వెంకన్న, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్



రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్,గబ్బేట యాకయ్య, ఎండీ యూసఫ్ పార్టీ యూత్ నాయకులు ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, జీవన్,రాజేష్ స్థానిక నాయకులు అయిన మునవత్ రవి, హలవాత్ రమేష్, మాలోత్ వసుంధర్ మునవత్ శంకర్, బానోత్ దేశ్య, మూడు రవీందర్, హనుమాన్ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

**చెన్నారావుపేట ఏప్రిల్30( ప్రజా జ్యోతి)** గిర్నిబావి కనిష్క ఫంక్షన్ హాల్ లో చెన్నారావు పేట మండలం గొల్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మెర సతీష్ –సుష్మ వివాహ వేడుకలు పాల్గొని నూతన వధూవరులని ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో వీరి వెంట కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్ రావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి జిల్లా కార్యదర్శి మోగిలి వెంకట్ రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్ ఒలిగే నర్సింహా రావులు యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బండి హరీష్ బ్లాక్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు భరత్ రెడ్డి



దుగ్గొండి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్తకొండ రవి వర్మ ధర్మ తండా కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి ఫలితాల్లో సత్తా చాటిన గ్రీన్ వుడ్ స్కూల్





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు 10 ఫలితాల్లో సత్తా చాటారు. బి. వైదిక్ సాయి 577 జి. అనన్య 565 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచి జిల్లా స్థాయిలోనే గుర్తింపు తగ్గ ఫలితాలను సాధించారు. విద్య పరంగా ఎన్ని ఆటంకాలు ఎదురైన ప్రజలకు పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులు తమ భవిష్యత్తుపై దృష్టి సాధించేలా గ్రీన్ వుడ్ స్కూల్ కృషి చేస్తుందని స్కూల్ కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. విద్యార్థులను అభినందిస్తూ కష్టపడే విద్యార్థులకు మా పాఠశాల ఎల్లవేళలా సహకరిస్తుందని స్కూల్ ప్రిన్సిపల్ చీర్ల శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్ అన్నారు.

# పది ఫలితాల్లో మరిపెడ 99.6శాతం ఉత్తీర్ణత

- 571 మార్కులతో మండల టాపర్గా సేయింట్ ఆగస్టీన్
- సంక్షేమ పాఠశాలల నుంచి జ్యోతిరావు పూలే నుంచి 568..
- ప్రభుత్వ పాఠశాలల నుంచి ఎల్లంపేట పాఠశాలకు 564
- కేజీవీబీ, మోడల్ స్కూల్ నుంచి 561 మార్కుల చొప్పున సాధించిన విద్యార్థులు

**మరిపెడ,ఏప్రిల్30(ప్రజాజ్యోతి)**





తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో మహబూ బాబాద్ జిల్లా మరిపెడ మండలం 99.6శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మరిపెడ ఎంఈవో జి.అనితా దేవి తెలిపారు. మొత్తం 840 మంది విద్యార్థులకు గాను 837 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.మండలంలో పదవ తరగతి 840 మంది విద్యార్థులకు గాను 415 మంది బాలికలకు 415 మంది ఉత్తీర్ణులయ్యారు 425 మంది బాలురకు 422 మంది ఉత్తీర్ణులయ్యారు.ప్రైవేట్ పాఠశాలల్లో, మండలంలో సెయింట్ అసిస్టెంట్ 571 మార్కులతో పాశినేని ఉమామహేశ్వరి ప్రథమ స్థానం సాధించగా,మాటేటి భవ్య శ్రీ 563,భూక్య లోహిత్ 559 మార్కుల అదే పాఠశాల నుంచి సాధించారు. ప్రభుత్వ పాఠశాల విభాగాల్లో జడ్.పి.హెచ్.ఎస్ ఎల్లంపేట 564 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. సంక్షేమ పాఠశాలల విభాగంలో జ్యోతిరావు పూలే 568 మార్కులతో టాపర్ గా నిలిచింది. కేజీబీవీ గురుకుల పాఠశాల 561 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. మరిపెడ మోడల్ స్కూల్ విద్యార్థులు పదవ తరగతి లో వంద శాతం ఉత్తిర్ణత ఫలితాలు సాధించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అక్తర్ తెలిపారు.స్కూల్ విద్యార్థులు నూకల చరణ్ 561, గుగులోత్ మనోజ్ 552, మార్కులను సాధించి టాపర్ గా నిలిచారు.

## విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణానికి శంకుస్థాపన

**తొర్రూరు, ఏప్రిల్ 30 ( ప్రజాజ్యోతి)**



తొర్రూరు పట్టణంలో విశ్రాంతి ఉద్యోగుల భవన నిర్మాణానికి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో అత్యంత కీలకమైన పాత్ర వశిస్తారని, విద్యారంగానికి సేవలందించిన ఉపాధ్యాయుల సేవలను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. విశ్రాంతి పొందిన విశ్రాంత ఉద్యోగులు సౌకర్యార్థం ప్రత్యేకంగా నిర్మించబడుతున్న ఈ భవనం, వారికి ఒక ప్రశాంతమైన వేదికగా మారుతుందని, మిత్ర సమ్మేళనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆత్మీయ సదస్సులు నిర్వహించడానికి ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మైస నాగయ్య, జిల్లా కార్యదర్శి వి, సోమయ్య, మండల అధ్యక్షుడు ఇట్టే సోమారెడ్డి, ప్రధాన కార్యదర్శి యాకూబ్, కోశాధికారి విజయ్ కుమార్,నాయకులు వెంకట్ రెడ్డి, విశ్వనాథ్ చారి, రాజ లింగం, బాలాజీ నాయక్, నరసయ్య, సోమయ్య మన్నూరు కోటయ్య, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పిటిసి పులి

**పెద్దకుమట్ల ఏప్రిల్ 30 ప్రజాజ్యోతి న్యూస్**



మండలంలోని జిల్లా కాంగ్రెస్ యాత్ మాజీ అధ్యక్షులు బండ శ్రీకాంత్ పాణి వెడ్స్ మానస,అమ్మ గార్డెన్ లో వెలిశాల గ్రామ వాస్తవ్యులు సతీష్ గౌడ్ కవిత కుమార్తె శ్రీ వర్ష వెడ్స్ రాజు, కాల్వశ్రీరాంపూర్ కేజీఎన్ గార్డెన్ లో పంగిడిపల్లి వాస్తవ్యులు అరెల్లి శేఖర్ గౌడ్ తమ్ముడు నరేష్ వెడ్స్ సుప్రియ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి చిరు కానుక అందించిన టేకుమట్ల మాజీ జడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి,ఈ కార్యక్రమంలో పొలాల సరోత్తరెడ్డి,రాజేందర్,గంధం సారయ్య, మదాసి మహేందర్, సమ్మిరెడ్డి,కొంరారెడ్డి, అశోక్ రెడ్డి,బొడ్డు సదానందం, ఈర్ల సతీష్,ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# 'షేర్ ఎన్జీవో' ఆధ్వర్యంలో బాల్యవివాహా నిర్మూలన పై అవగాహన సదస్సు



**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి)::**
'షేర్ ఎన్జీవో' సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహా నిర్మూలన పై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లాలో గల ప్రాచీన చారిత్రాత్మక కట్టడాలు అయిన వేయిస్తంభాల దేవాలయంలో, మరియు భద్రకాళి ఆలయంలో ఈ అక్షయ తృతీయ సందర్భంగా బుధవారం నుండి జిల్లాలో ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా ఉండాలానే లక్ష్యంతో చురుకైన ప్రచారాన్ని షేర్ ఎన్జివో ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా వరంగల్ మరియు హనుమకొండ జిల్లాల కో-ఆర్డినేటర్ తోట శిరీష మాట్లాడుతూ.. ఆలయాలు, మసీదులు, చర్చిల వద్ద ఎక్కడ బాల్య వివాహాలు జరుగవు అనే బోర్డులు ఏర్పాటు చెయ్యాలి అని అన్నారు. మత పెద్దలు సహకరిస్తే బాల్యవివాహ రహిత జిల్లాగా మార్చడం సాధ్యపడు తుందని పేర్కొన్నారు. అదేవిధంగా వరంగల్ జిల్లా సంక్షేమ అధికారి రాజమణి మరియు హనుమకొండ జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ.. బాల్య వివాహాలు ఎక్కడైన జరిగినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి తెలిపాలని కోరారు. మత పెద్దల సహకారంతో బాల్య వివాహాల నిర్మూలన సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో హన్మకొండ డిసిపివో ప్రవీణ్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కౌన్సిలర్ కే. రజిత మరియు వరంగల్ డబ్ల్యు సి చైర్ పర్సన్ వసుధ, సీడీపీఓ శ్రీదేవి ప్రొటాక్షన్ ఆఫీసర్ రాజు, చైల్డ్ లైన్ మౌనిక షేర్ ఎన్జీవో ప్రతినిధులు బి. జ్ఞానేశ్వరి, ఆర్. జమున, ఈ.చామంతి, బి. జగన్, ప్రశాంతి, కల్పనా, గాయత్రి, మత పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నల్ల బెల్లం తరలిస్తున్న కార్ పట్టివేత

**వాజేడు, ఏప్రిల్ 30, (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా ఎస్పీ శబరిష్, ఏటూరునాగారం ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ ఆదేశాల మేరకు వెంకటాపురం సీఐ బండారి కుమార్ అద్వర్యంలో వాజేడు ఎస్ఐ రాజ్ కుమార్ పోలీస్ సిబ్బందితో మండలంలోని గుమ్మడిదొడ్డి గ్రామంవద్ద 163వ జాతీయ రహదారిపై బుధవారం వాహనాల తనిఖీలు చేస్తుండగా %ూూ 16దీచీ% 0077 నెంబర్ గల కార్ అనుమానస్పదంగా రావడంతో ఆపగ తప్పించుకొని వెళ్లే ప్రయత్నం చేయడంతో ఎస్ఐ రాజ్ కుమార్ కార్ ను వెంబడించి ఆపి చూడగా అందులో 2 క్వింటలా నల్లబెల్లం, 20 కేజీల పటిక పట్టు పడడంతో పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి కార్, నల్ల బెల్లం, పటికలను స్వాదీనపర్చుకొని వాజేడు పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. పట్టుబడిన నిందితులు వాజేడు మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన ముప్పిరి రాంకుమార్(38), మండపాక గ్రామానికి చెందిన చిచ్చడి



శరత్(25), వెంకటాపురం మండలంలోని పాత్రపురం గ్రామానికి చెందిన బట్ట శ్రీను అను నిందితుల వద్ద దొరికిన నల్ల బెల్లం విలువ 84 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లు గంగాధర్, చంద్రప్రకాష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల హక్కులను కాపాడాలి

**- ఏఎస్పి ఏటూరునాగారం డివిజన్ అధ్యక్షుడు టింగ బుచ్చయ్య**



**వాజేడు, ఏప్రిల్ 30, (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వాజేడు మండల ఏఎస్పి అధ్యక్షుడు లొడిగ నరసింహారావు అధ్యక్షతన పేరూరు గ్రామంలో ఆ సంఘం నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ఏటూరునాగారం డివిజన్ అధ్యక్షుడు టింగ బుచ్చయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీలపై కుటిల కుతంత్రాలు చేస్తూ ఆదివాసి జీవన విధానాన్ని, సంస్కృతి, సాంప్రదాయాలను విచ్చిన్నం చేస్తూ ఆదివాసి చట్టాలను నిర్వీర్యం చేస్తూ ఆదివాసుల మనగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతాలలో ఆదివాసుల రక్షణకై మాట్లాడవలసిన ఆదివాసి రాజకీయ నాయకులు వారి వారి పార్టీల అజెండానే మోస్తున్నారు తప్ప ఆదివాసి జాతి మనుగడ గురించి మాట్లాడే రాజకీయ నాయకులు కరువయ్యారని మండిపడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో మన హక్కులు, చట్టాలను, రిజర్వేషన్ ను, మనుగడను మనమే కాపాడుకోవాలని ఆదివాసి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వాజేడు మండల కార్యదర్శి కుర్సం సుధాకర్, బొగ్గుల ప్రశాంత్, లొడిగ చిన నరసింహారావు, రాజేష్, రఘు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సమస్యల పరిష్కార సాధనకై ఉద్యమించాలి

**బీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద గౌడ్**

**బయ్యారం, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి)**
తెలంగాణ రాష్ట్రంలో బీసీలు 60 శాతం ఉన్న వారికి రాజకీయపరంగా సామాజికపరంగా వెనుకబడి ఉన్నారని బిసి రాష్ట్ర అధ్యక్షుడు గంధ మల్ల ఆనంద గౌడ్ అన్నట్లు బయ్యారం మండల బీసీ అధ్యక్షుడు కొరియాల చంద్రయ్య అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ బీసీ ముఖ్య నాయకుల,వక్ఫ్ చట్ట సవరణ సమావేశము నిర్వహించిన



సందర్భంగా ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు పాల్గొని దేశంలో బిసి ఐక్యత సాధన కోసం మరో ఉద్యమానికి సన్నద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బయ్యారం బిజెపి పార్టీ మండల నాయకులు రాష్ట్ర నాయకులను కలిసి పార్టీ విస్తరణ పై అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్,తుమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మైనార్టీ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

**భూపాలపల్లి టౌన్,(ప్రజా జ్యోతి,ఏప్రిల్ 30.**





బుధవారం రోజున విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు 98% ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించారని పాఠశాల ప్రిన్సిపాల్ ఏ.రవి తెలిపారు. వివరాలలోకి వెళితే 600 మార్కులకు గాను బి. శివ యాదవ్ 555,ఎస్. ఈశ్వర్ 555, జి ప్రణయ్ కుమార్550,పి. అంజి 525 తో పాటుగా మిగతా విద్యార్థులు అందరూ ఉన్నత మార్కులు సాధించాలని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఎ. రవి కోఆర్డినేటర్ బి.శంకర్ విద్యార్థుల ను అధ్యాపకుల ను అభినందించారు.

## పదిలో ప్రతిభ చూపించిన పేద విద్యార్థులు

**కొడకండ్ల రూరల్ ,ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):**







మండలంలోని వెంుంద్రాయి గిర్ని తండాలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షి యల్ స్కూల్ వసతి గృహంలోని పదో తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు.బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పది ఫలితాల్లో అమ్మాయిలు సత్తా చాటారు. ఎం జె పి టి బి సి డబ్ల్యు ఆర్ స్కూల్ (గర్ల్స్ ) విద్యార్థులు 100 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి స్కూల్ టాపర్ గా నిలిచారు.మొత్తం విద్యార్థులు 74 మంది పరీక్షకు హాజరవ్వగా అందరు పాస్ అయినట్లు స్కూల్ హెచ్ఎం తెలిపారు.600 మార్కులకు గాను వైష్ణవి 575 , మాన్విత 575, లారణ్య 568 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలవగా అందులో 16 మంది 550 ,46 మంది 500 మార్కులు సాధించినట్లు స్కూల్ హెచ్ ఎం స్నేహలత అన్నారు.పది ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన వారికి స్కూల్ హెచ్ఎం ,ఉపాధ్యాయులు అభినందించారు.

## ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి

**వర్ధన్నపేట ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):**



ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడడంతో డ్రైవర్ ఇటికాల రవి అక్కడికక్కడే పడి మృతి చెందాడు. వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామానికి చెందిన ఇటుకాల రవి ట్రాక్టర్ నడుపుకుంటూ వెళుతూ ఉండడంతో అదుపుతప్పి పడి మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. వ్యవసాయ పనులతో పాటు ఇసుక ట్రాక్టర్లు నిత్యం వివిధ గ్రామాల నుంచి వెళుతూ ఉంటాయి. డ్రైవర్లకు తగిన జాగ్రత్తలు ఇవ్వడంలో అధికారులు విఫలం చెందిన తో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అని పలువురు వాపోతున్నారు. పలు గ్రామాలతో పాటు ఖమ్మం, వరంగల్ ప్రధాన రహదారిపై ట్రాక్టర్లకు అడ్డు అదుపు లేకుండా వెళ్తున్న సంబంధిత అధికారుల పట్టించుకోవడంలేదని చూసి చూడనట్లు అధికారులు వదిలేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

## మానవత్వం చాటుకున్న మంత్రి శ్రీదర్ బాబు

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి)**



రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు బుధవారం మహాదేవపూర్ మండలం ఎల్కేశ్వరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమానికి వెళ్తున్న క్రమంలో మహాదేవపూర్ ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న వెల్పుల మౌనిక, బొగ్గుల శైలజ, సుజాతలను కారు ఢీకొన్న ఘటనలో గాయపడిన మహిళలను స్వయంగా తన ఎస్కార్ట్ వాహనంలో హుటాహుటిన మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన యువతులకు మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్యాధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. వారికి మెరుగైన చికిత్స అందించాలని, వారి ఆరోగ్య పరిస్థితిపై పర్యవేక్షణ కొనసాగించాలని మంత్రి సూచించారు.

# మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహ ప్రతిష్టకు శంకుస్థాపన

**బయ్యారం,ఏప్రిల్ 30. ప్రజా జ్యోతి**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట-గంధంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో గంధంపల్లి నుండి సీతంపేట వెళ్లే ప్రధాన రహదారిలో భారత దేశ మొట్ట మొదటి మహిళ మాజీ ప్రధానీ ఇందిర గాంధీ" విగ్రహ ప్రతిష్టకు బుధవారం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరా గాంధీ మహిళా సాధికారితకోసం ఎంతగానో కృషి చేశారని, ఆమె పాలనలో బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలని ఎంతోమంది కార్యకర్తలు కష్టపడి పని చేశారు. ప్రతి గ్రామంలో ఇందిరా గాంధీ విగ్రహాన్ని నిర్మించుకొని స్మరించుకోవాలని కోరారు. కొత్తపేట-



గంధంపల్లిలో ఇందిరా గాంధీ విగ్రహ ప్రతిష్టకు నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ని, స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామ మండల నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బానోతు రాము నాయక్, గ్రామ అధ్యక్షులు కారుబోతుల రామ్మూర్తి, మాజీ వార్డ్ మెంబర్ చల్లా సురేష్, పుల్లూరి బాలరాజు, దానసరి భద్రయ్య, పేరెల్లి నరసయ్య, దేశిని నాగేష్, గట్టు శ్రీను, ఈసం రామ్మూర్తి, , పెనుగొండ పుల్లయ్య, మొండితోక యాకుబ్, కొల్లిపాక రవి, గంగావత్ రాంకి, పసుపులేటి సతీష్, భూక్య బాలకృష్ణ, కొండ సంతోష్, బుర్ర దుర్గారావు, మాచర్ల సుక్కయ్య, , కృష్ణ, పున్నం రామయ్య, భూక్య శీను,దారం రఘుపతి ,బుల్లోడు సైదులు, మొలక వీరయ్య, జావాజీ గురువయ్య, ముత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని తుడుందెబ్బ

# ఆధ్వర్యంలో మంత్రి సీతక్కకి వినతి పత్రం అందజేత

**-ఆదివాసులపై జరుగుతున్న దమనకాండను నిలిపివెయ్యాలి -మండల అధ్యక్షులు అలెం కృష్ణ**

**బయ్యారం, , ఏప్రిల్ 30. ప్రజా జ్యోతి**
కేంద్రం ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని తుడుందెబ్బ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణ లక్ష్మయ్య,రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, మండల అధ్యక్షులు అలెం కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతు బడా కార్పొరేట్ శక్తులకు ఖనిజ వనరులను అప్పగించడానికి అడవులలో జీవిస్తున్న ఆదివాసి, గిరిజనులను ఖాళీ చేయడమే లక్ష్యంగా కేంద్ర బలగాలు సుమారుగా 20వేల మంది తో ఆదివాసి గిరిజనులను అతికిరాతకంగా చంపివేయడం న్యాయ సూత్రాలకు భిన్నంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. దేశ సరిహద్దులలో ఉగ్రవాదులపై, విదేశీయులపై ఉపయోగించాల్సిన ఆయుధాలను డ్రోన్ లు ద్వారా, యుద్ధ విమానాల ద్వారా బాంబులు వేసి సామాన్య ప్రజలను కిరాతకంగా దారుణంగా హత్య చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే 80 శాతం మంది పేద ప్రజల యొక్క మౌలిక సమస్యలను పరిష్కారం చేయకుండా ప్రశ్నించే వారిపై



తీవ్ర నిబంధాన్ని అత్యంత నిర్బంధాన్ని ఉపయోగిస్తూ చంపి వేస్తున్నారు. ఒక పక్క శాంతి చర్చలు జరపాలని మేధావులు ప్రకటిస్తున్నప్పటికీ ఖాతారు చేయకుండా అడవులను కాలు చేసి దోపిడీ దారులకు ఖనిజ వనరులను అప్పగించడమే లక్ష్యంగా నరేంద్ర మోదీ ,అమిత్ షా ఆశిస్తూ పాలన కొనసాగిస్తున్నారని, భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదని ,వారు హెచ్చరించారు తక్షణమే ఆపరేషన్ ఎత్తివేసి, శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జె ఏ సి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థుల విజయం

**చెన్నారావుపేట ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి)**
పదవ తరగతి ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. చెన్నారావుపేట మండలంలోని అమీనా బాద్ మోడల్ స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో తమ సత్తా చాటి ఉత్తమ ఫలితాలు సాధించారు. వరుస విజయాలు సాధించి తమకు సాటి లేదని నిరూపించారు. ఇందులో విద్యార్థులు కార్తీక్ 536 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానం. పందల శివకుమార్





535 రెండో స్థానంలో. ఎం వినయ్ 516 మూడో స్థానంలో .సింగం సాయి సాత్విక్ 513 ఇస్లావత్506 సోమ లక్ష్మి గణేష్ 500 సాధించారు. మొత్తం 500 పైన మార్కులు 06మంది విద్యార్థులు సాధించడంతో పాటు 90% ఉత్తీర్ణత సాధించడం జరిగిందని . మంచి మార్కులను సాధించిన విద్యార్థిని అభినందించిన స్కూల్ ప్రిన్సిపాల్ సిహెచ్ జ్యోతి ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు తెలిపారు

# పలు శుభ కార్యాలలో పాల్గొన్న సిరికొండ

**టేకుమట్ల ఏప్రిల్ 30 ప్రజాజ్యోతి**
మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో అబెంగుల సురేందర్, వెంకట్రావుపల్లి గ్రామంలో శనిగరం పున్నం వాళ్ళ కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్సీ సిరికొండ



మధుసూదనాచారి. ఈ కార్యక్రమంలో మండల కార్మికశాఖ అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణగౌడ్,పోతనవేణి ఐలయ్య, ఎనగంటి రాజేందర్, సాధ మహేందర్, చిలుక రమేష్,పెంట రంజిత్, తిప్పిరెడ్డి రవీందర్ రెడ్డి,గోన్కుల సంపత్,కుమార్,ప్రకాష్, ఉమేందర్, మహేష్, నందికొండ రామ్ రెడ్డి,తోట సాగర్,కిరణ్. చరణ్

# పది ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు

**- ములుగు మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**



రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్షల ఫలితాలలో మంచి మార్కులు సాధించినందుకు గాను ములుగు మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయ బృందానికి, ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులందరికీ ములుగు మండల విద్యా శాఖ తరఫున శుభాకాంక్షలు అంటూ ములుగు ఎంఈఓ వజ్జ తిరుపతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టిఎస్ డబ్ల్యూఆర్ఎస్ జాకారం నుండి ఎస్.వర్షిత్ 575/600 ప్రథమ స్థానం,ప్రభుత్వ పాఠశాలల తరపున ఇస్లావత్ నందిని కేజీబీవీ ములుగు 562/600 మార్కులు రాగా ప్రైవేట్ పాఠశాలల తరపున చేల గౌతం బ్రాహ్మణి పాఠశాల 571/600 మంచి మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారని పేర్కొన్నారు.

# ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు


**ఎల్కేశ్వరం గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు మంత్రి శంకుస్థాపన**
**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి)**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఎల్కేశ్వరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ఇండ్లు నిర్మాణానికి రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు బుధవారం రోజున శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సమాజంలోని పేదవర్గాలకు గౌరవప్రదమైన జీవన వాతావరణాన్ని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం ద్వారా నివాస అవసరాలను తీర్చడమే కాదు, మెరుగైన మౌలిక వసతులు కూడా కల్పించనున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో నాణ్యత, సమయ పాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర

**టేకుమట్ల ఏప్రిల్ 30 ప్రజాజ్యోతి న్యూస్**
టేకుమట్ల మండల కేంద్రంలోని జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బండ శ్రీకాంత్ పాణి వెడ్స్ మానస వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసి చిరు కానుక అందించి ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కట్టంగూరి రామ్ నర్సింహారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్,వైనాల రవీందర్,దసారపు సదానందం,సతీష్ రావు గట్టయ్య,సరోత్తం రెడ్డి తదితరులు పాలుగొన్నారు.



# సిఐటియు లో చేరిన అంగన్వాడి కార్మికులు



పాలకుర్తి ఏప్రిల్ 30 / ప్రజా జ్యోతి

పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను పాలకవర్గాలు కార్పొరేట్ సంస్థల కోసం కాలరాస్తు న్నాయని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్ ఆరోపించారు బుధవారం మండలం లోని కొండాపురం పెద్ద తండాలో అంగన్వాడి వర్కర్ల సమావేశం వై ఉపేంద్ర అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం క్రమక్రమంగా అంగన్వాడీ కేంద్రాలను రద్దు చేసే కుట్రలో భాగమే పీఎం శ్రీ పథకని అన్నారు.ఐసిడిఎస్ కు వస్తున్న నిధులను దారి మళ్లించి పీఎం శ్రీకి ఖర్చు చేస్తున్నారని, అంగన్వాడీ కేంద్రాల ఫలితమే దేశంలో పోషిక ఆహారం లోపం తగ్గిందన్నారు. బాలింతల జబ్బుల నివారణ.పోలో విషయంలో అంగన్వాడీల పాత్ర కీలక మని అంగన్వాడీ కేంద్రాలను బలహీనపరచడం వలన ప్రజలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంద న్నారు. అంగన్వాడి కేంద్రాలలో ఒకే యాప్ ను అమలు చేయాలని. పిఎఫ్. ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ, అంగన్వాడి నాయకులు ఏ గీతారాణి, కే సుజాత, ఏ నిర్మల, బి వాణి, బి మీనా, జి ఏలేంద్ర, జి వనదేవత, జి నవిత, కే విజయలక్ష్మి, సిహెచ్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత

వాజేడు, ఏప్రిల్ 30, (ప్రజాజ్యోతి):



తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో ములుగు జిల్లా వాజేడు మండలంలో పదవ తరగతి విద్యార్థులు 123 మంది విద్యార్థులు ఉండగా అందరూ హాజరై పరీక్షలను రాసి 123 మంది విద్యార్థులు ఉత్తీర్ణతతో మండలంలో 100% ఉత్తీర్ణత పొంది నూటికి నూరు శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జడ్పీహెచ్ఎస్ వాజేడునాగారం పాఠశాల విద్యార్థిని రుద్ర రోషిని 563/600 మార్కులను సాధించి ఆ పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఏజిహెచ్ఎస్ పెద్దగొల్లగూడెం పాఠశాల విద్యార్థిని 541 మార్కులను సాధించి ఆ పాఠశాల టాపర్ గా నిలిచింది. టిడబ్ల్యు ఏహెచ్ఎస్ పేరూరు పాఠశాల విద్యార్థి తోట బాను చరణ్ 511 మార్కులను సాధించి ఆ పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచాడు. అలాగే కేజీబీవీ వాజేడునాగారం పాఠశాల విద్యార్థిని కర్నే దీప్తి 510 మార్కులతో ఆ పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ మేరకు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# ఘనంగా పాలకుర్తిలో బసవేశ్వరుని 882 వ జయంతి వేడుకలు

పాలకుర్తి ఏప్రిల్ 30 / ప్రజా జ్యోతి




బసవేశ్వరుడు12వ శతాబ్దంలో సమసమాజ సమ సమాజ స్థాపన ప్రభావితం చేసిన గొప్ప సంఘ సంస్కర్త బసవేశ్వరుడని వారి ఆదర్శాలే భారత దేశానికి సదా ఆచరణీ యాలని బసవేశ్వరుని 892 వ జయంతిని మండల కేంద్రంలో సోమనాథ కవి స్మృతిని బుధవారం శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. బసవ విగ్రహానికి పూల మాలలు వేసిన అనంతరంవారుమాట్లాడుతూ బసవ పురాణం రచించిన సోమనాథుని జన్మస్థలంలో బసవేశ్వరుని జయంతిని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.వేమన, వీరబ్రహ్మం తాత్వికత మూలాలు బసవన్నయేనని, కార్ల్ మార్క్స్ కంటే ముందే సామ్యవాద స్థాపనకు బసవన్న కృషి చేశాడని తెలిపారు. భారత రాజ్యాంగ మౌలికతకు బసవన్న ఆదర్శాలనే అంబేద్కర్ స్వీకరించాడని అన్నారు. ప్రజాస్వామిక పార్లమెంట్ వ్యవస్థకు మూల పురుషుడు బసవన్నే అన్నారు.ఈ కార్య క్రమంలో రాపోలు సత్యనారాయణ,మార్గం లక్ష్మీనారాయణ, దేవస్థానం సూపరిటెంట్ కె వెంకటయ్య, దేవాలయ ప్రధాన అర్చకుడు దేవగిరి లక్ష్మన్న, ఉప ప్రధాన అర్చకుడు దేవగిరి రమేష్, ఓం ప్రకాష్, మేరుగు మధుసూదన్, దాసరి యాకయ్య, కూరపాటి సుదర్శన్, సింగ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కళాకారుడికి దక్కిన గౌరవం

## శ్రీకాంత్ చారి మెమోరియల్ అవార్డు అందుకున్న కోండ్ర కుమార్

టేకుమట్ల ఏప్రిల్ 30 ప్రజాజ్యోతి న్యూస్



నింగి నేల - మేము సైతం సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన బడంగ్ పేట్,బాలాపూర్ హైదరాబాద్ లో తెలంగాణ అమరవీరుడు విద్యార్థి శ్రీకాంత్ చారి తెలంగాణ ఉద్యమంలో తన ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా తన ఒంటిమీద పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని జై తెలంగాణ నినాదాలిస్తూ... ప్రాణాలను బలిదానం చేసిన త్యాగాన్ని యాది చేసుకుంటూ త్యాగాన్ని ఎప్పుడు మరువలేమంటూ..తన పేరుమీద తెలంగాణ సాధనలో క్రియాశీలకంగా పాత్ర పోషించినటువంటి ఉద్యమం కళాకారులను గుర్తించి అందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా,టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామనికి చెందిన ఉద్యమ కళాకారుడు బెస్ట్ డాన్సర్ గా ఎంపికైనా కోండ్ర కుమార్ ను మాజీ తొలి శాసన సభాపతి మధుసూదన్ చారి,శ్రీకాంత్ చారి తల్లి కాసోజు శంకరమ్మ, ప్రముఖ గాయకుడు దరువు అంజన్న, జాతీయ అధ్యక్షులు జాజుల శీనన్న చేతుల మీదుగా ఘనంగా సన్మానిస్తూ...శ్రీకాంత్ చారి మెమోరియల్ అవార్డును అందజేశారు.అనంతరం కుమార్ మాట్లాడుతూఈ త్యాగాన్నీ గుర్తిస్తూ పురస్కారన్నీ అందించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకళాకారులను గుర్తించి సారధిలో ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు.ఈ విషయం తెలుసుకున్న ఉద్యమకా రులు,రాజకీయ నాయకులు, స్నేహితులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 30

భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం అప్పయ్యపల్లి, సీతారాంపూర్ గ్రామాలల్లో పీఏసీఎస్, ఐకేపీ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు.

# ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్ విద్యార్థిని సిరిచందన ప్రతిభ

## 561 మార్కులతో మొదటి స్థానం

గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 30



బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్ విద్యార్థిని సిరిచందన ఉత్తమ ప్రతిభ కనబరిచి 561 మార్కులతో మొదటి స్థానంలో నిలిచింది. 550 డి దీపాన్విత 541 బి దీక్ష 532 కె నిహారిక 521 జి వైష్ణవి మార్కులు సాధించారు 500 పైన మార్కులు సాధించిన విద్యార్థులు10 మంది కాగా 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు యాజమాన్యం తెలిపారు. గత 20 సంవత్సరాలు మండలంలో కార్పొరేట్ కు దీటుగా అగ్రగామిగా నిలుస్తున్న ఏకైక పాఠశాల ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్ అని పాఠశాల నిర్వాహకులు ల్యాదల్ల యాదగిరి గౌడ్, పబ్బ శంకర్ గౌడ్, సుంకరి జగన్ రెడ్డి లు అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

# కొత్తూరు పెద్దమ్మతల్లి దేవాలయంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి ప్రత్యేక పూజలు

రాయపర్తి, ఏప్రిల్ 30, ప్రజా జ్యోతి



వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో బుధవారం ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయం లో అమ్మవారి విగ్రహ ప్రతిష్టపన మహోత్సవ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొని, ప్రత్యేక పూజలు చేసినఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్,గబ్బేట యాకయ్య, ఎండీ యూసఫ్ పార్టీ యూత్ నాయకులు ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, జాటోత్ అనిల్, రాజేష్ స్థానిక నాయకులు చిప్ప శ్రీనివాస్, పాలేపు శ్రీనివాస్, ముదిరాజ్ కులస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలి




**నర్సంపేట, ప్రజాజ్యోతి**
భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు,వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే బిజెపి సీనియర్ నాయకులు వన్నాల శ్రీరాములు, మాజీ మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారాం నాయక్, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు చాడ శ్రీనివాస్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, వన్నాల వెంకటరమణ,రత్నం సతీష్ షా, గురుమూర్తి శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరి శంకర్, మల్లాడి తిరుపతి రెడ్డి, పాల్గొనడం జరిగింది. అనంతరం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉన్న జర్నలిస్టు సోదరులందరినీ గత 11 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వాలు నయవంచనకు గురి చేస్తు డబల్ బెడ్ రూంలు కేటాయించి కట్టించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని అర్హులైన జర్నలిస్టు సోదరులందరికీ వెంటనే డబుల్ బెడ్ రూమ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా నిధులుకేటాయించినప్పటికీ ప్రభుత్వాలుఉపయోగించుకోవడంలో విఫలమై పేద మధ్యతరగతి జర్నలిస్టుల సోదర కుటుంబాల జీవితాలతో చెలగాటమాడుతూ కాలక్షేపం చేస్తున్నారు అని అన్నారు అంతే కాకా జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ పరిమితి రెండు లక్షల నుండి 10 లక్షలకు పెంచాలి. అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో పనిచేయడంతో పాటు అన్ని వ్యాధులకు వర్తింపజేయాలి. వరంగల్ ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# "మే డే" ను జయప్రదం చేయండి

**ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి**

**ప్రకృతి సంపదపై ప్రజలకు సమాన హక్కులు ఉండాలి**

**ఎం సి పి ఐ(యు) పార్టీ డివిజన్ కార్యదర్శి రాజా సాహెబ్**



**నర్సంపేట, ప్రజాజ్యోతి**
ప్రపంచవ్యాప్తంగా 140వ "మే డే "దినోత్సవాన్ని ప్రపంచంలోని కార్మిక, శ్రామిక జీవులు అత్యంత ఉత్సాహకరమైన వాతావరణంలో మేడే దినోత్సవాన్ని జరుపుకోవడానికిసిద్ధమవుతున్నారని,ఈ మేడే దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు ఎర్రజెండాలను ఎగురవేసి డివిజన్లోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈరోజు నర్సంపేట లోని పార్టీ కార్యాలయం ఓంకార్ భవన్ లో జరిగిన సమావేశంలో డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ మాట్లాడుతూ. 1886లో యునైటెడ్ స్టేట్స్ వ్యాప్తంగా పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా, రోజుకు 8 గంటల పని విధానాన్ని సాధించుకొనుటకు చికాగో నగరంలోని హే మార్కెట్ లో జరిగిన నిరసన కార్యక్రమం పై జరిపిన కాల్పులలో అమరులైన శ్రామిక వర్గపు రక్తపు మడుగులోంచి మొలకెత్తిన జెండానే ఎర్ర జెండా అని, ఆ విధంగా అంకురించిన జెండా పెట్టుబడి దారి వ్యవస్థను కూల్చడానికి శ్రామిక వర్గానికి ఆయుధంగా ఎదిగిందని అన్నారు. చికాగో మృత వీరులకు నివాళి అర్పిస్తు, పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా శ్రామిక లోకాన్ని ఐక్యం చేయడానికి, ప్రకృతి సంపదపై ప్రజలకు సమాన హక్కులు దక్కేవరకు ఎర్రజెండా నీడలో పోరాటాలు కొనసాగుతూనే ఉంటాయని అన్నారు. ఈ సమావేశంలో ఏ ఐ సి టి యు జిల్లా అధ్యక్షులు ఎం.డి. మాషుక్, సదానందం, అల్లి సాహెబ్, పేర బోయిన ఐలోని, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం



**కొడకండ్ల రూరల్,ఏప్రిల్30 (ప్రజా జ్యోతి):** మండలంలోని రేగుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బల్లా జంపయ్య - పద్మ ల కూతురు వివాహం విజయశ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్లో జరగగా ఈ వివాహానికి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తో పాటు కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్, పాలకుర్తి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్,అందే యకయ్యా లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## పదవ తరగతి ఫలితాల్లో 'త్రివి' హై స్కూల్ విద్యార్థుల విజయం దుందుభి..

**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి)::**




పదవ తరగతి ఫలితాల్లో 'త్రివి' హై స్కూల్ విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. హంటర్ రోడ్ లోని త్రివి హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో తమ సత్తా చాటి ఉత్తమ ఫలితాలు సాధించారు. వరుస విజయాలు సాధించి తమకు సాటి లేదని నిరూపించారు. ఇందులో విద్యార్థులు ఆయేష్ తహరీన్ 579 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానంలో పాటు స్టేట్ ర్యాంక్ సాధించింది. ఎస్ ప్రవీణ్ కుమార్ - 561, బి. సాయి అఖిల్ - 556, ఎం. లాస్య - 552, నిహారిక - 546, డి. అభినయ - 536, %ా%. రుద్విక్ - 527, ప్రేమ్ సందేష్ - 525, సి హెచ్. వర్ష - 518, ఎన్. వరుణ్ తేజ - 518, కే. భవాని - 516, సి హెచ్. మని చందన - 515, కె దినేష్ - 509, ఏ. శ్వేత- 505 సాధించారు. వీరితో పాటు 500 పైన మార్కులు 30 మంది విద్యార్థులు సాధించడంతో పాటు 100% ఉత్తీర్ణత సాధించడం జరిగిందని పాఠశాల డైరెక్టర్లు తెలిపారు. అద్భుత విజయాలు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు శ్రేయోభిలాషులు అభినందించారు.

## మండల స్థాయిలో టాపర్‌గా నిలిచిన శ్రీ నేతాజీ పాఠశాల విద్యార్థులు

**మొదటి స్థానంలోరామ్ చరణ్ రెండో స్థానంలో కేసరి సహని**

**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 30**






బుధవారం విడుదలైన పది ఫలితాల్లో మండల స్థాయిలో శ్రీ నేతాజీ పాఠశాల విద్యార్థులు టాపర్లుగా నిలిచారు. మండలంలో బస్వరాజుపల్లి శ్రీ నేతాజీ ఉన్నత పాఠశాల 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో వందశాతం ఫలితాలతో బూర రామ్ చరణ్(567), కేసరి సహని( 563), లబ్బు షరీఫ్ ( 557), మండల స్థాయిలో ప్రథమ , ద్వితీయ స్థానాలతో పాటు పది మంది విద్యార్థులకు పైగా 500 మార్కుల పైన కైవసం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించారు. ఇంతటి అఖండ విజయానికి చేయూతనందించిన తల్లిదండ్రులకు, విద్యార్థులకు ఉపాధ్యాయ బృందానికి శ్రీ నేతాజీ పాఠశాల కరస్పాండెంట్ ఉడుత సాంబయ్య అభినందనలు తెలిపారు.

## శ్రీ నారాయణ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 30**



బుధవారం విడుదలైన 2024-25 ఫలితాలలో శ్రీ నారాయణ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత తో పాటు అత్యుత్తమ మార్కులు సాధించిన, మా విద్యార్థి మూల అవినాష్ 557/600 వంగ నందిని 545/600 కొవ్వూరి శ్రీనిధి 542/600 సింగం సాత్వికృష్ణ 540/600 దనియాల వరుణ్ 534/600 మార్క వరుణ్ 533/600 ఎర్రబెల్లి సాయి తేజ 528/600 మాడిశెట్టి పూజిత 526/600, కొర్ర సాయిరాం 516/600, బుడిగే అక్షిత 500/600, 500ల పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 10 మంది,450 నుండి 500 లోపు మార్కులు సాధించిన విద్యార్థులు 8 మంది, పరీక్షలకు హాజరైన వారు 20 మంది, ఉత్తీర్ణత శాతం 100 శాతం అత్యుత్తమైన ఫలితాలను సాధించిన విద్యార్థులను.శ్రీ ఆదర్శవాణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ నాగనబోయిన రవి డైరెక్టర్ శశిధరచారి గారు, ప్రిన్సిపాల్ స్వప్న చారి ,వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి కారణమైన విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

## చెల్పూర్ ఎంజీఎం పాఠశాల విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

**విద్యార్థులను అభినందించిన పాఠశాల యాజమాన్యం**

**గణపురం ప్రహజ్యోతి ఏప్రిల్ 30**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో చెల్పూర్ ఎంజీఎం హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో సత్తా చాటారు. మొత్తం 24 మంది విద్యార్థులకు గాను 561/600 మార్కుల తో బి. ఐశ్వర్య మొదటి స్థానం ,560/600 మార్కులతో బి.అక్షయ ద్వితీయ స్థానంలో నిలిచారు. అంతేకాకుండా 500 మార్కులకు పైబడి 12 మంది విద్యార్థులు సాధించి జిల్లాలో అగ్రశ్రేణి సంస్థగా ఎంజీఎం హై స్కూల్ ను నిలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ ఇంతటి అద్భుతమైన ఫలితాలు మా విద్యార్థులు సాధించడానికి కారణం వారి క్రమశిక్షణ, పట్టుదల, కఠోర, నిరంతర శ్రమ , అంకితభావం కలిగిన సమర్థులైన ఉపాధ్యాయులచే బోధన ఎప్పటికీ వెన్నంటి ఉండే తల్లిదండ్రుల ప్రోత్సాహం, సకల సౌకర్యాలు వారికి అందించడం వల్ల జిల్లాలో మహోన్నత ఫలితాలు సాధించడం జరిగిందని హర్షం వ్యక్తం చేస్తూ, పుష్పగుచ్ఛంతో విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ మధుకర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

- రైతులు ఆందోళన చెందవద్దు
- రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం
- రైస్ మిల్లర్లు రైతులకు ఇబ్బంది పెట్టవద్దు
- పంచాయతీరాజ్,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.బుధవారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర,అదనపు జిల్లా కలెక్టర్ సంపత్ రావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్ లతో కలసి వరి ధాన్యం కొనుగోలుపై అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..యాసంగి వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు.ఎఫ్ఏక్యూ ధాన్యం మాత్రమే కొనుగోలు చేసి కేటాయించబడిన రైస్ మిల్స్ కు పంపాలని అన్నారు.ములుగు జిల్లా రైస్ మిల్లర్లు ధాన్యం తీసుకోకుండా రైతులను ఇబ్బందికి గురిచేయడం వల్ల హన్మకొండ జిల్లాకు కేటాయించిన మిల్లులలోకి ధాన్యం పంపవలసిందిగా ఆదేశించారు.ములుగు జిల్లాలోని రైస్ మిల్లుల్లోకి ఈ రబీ సీజన్లతో ధాన్యం కేటాయించవద్దని అధికారులను ఆదేశించారు. రైతు పండించే ధాన్యాన్ని ప్రతి గింజ కొనుగోలు చేస్తామని రైతులు ఎవరు అధైర్య పడకూడదని హామీ ఇచ్చారు.ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం రైతు మేలుకోరే ప్రభుత్వం.ధాన్యం కొనుగోలులో ఏరైతు కూడా ఎవరి ప్రలోభాలకు లొంగకుండా ధైర్యంగా ఉండాలని మంత్రి కోరారు. ఎలాంటి జాప్యం లేకుండా ధాన్యం కొనుగోలు చేసి హన్మకొండ జిల్లా రైస్ మిల్లుల్లోకి ధాన్యం పంపవలసిందిగా అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలుపై అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. తాలు,తరుగు పేరిట ఎటువంటికోతలు పెట్టవద్దని రైతులకు ఇబ్బందులకు గురిచేయద్దని హెచ్చరించారు.ఈ సమావేశంలో ములుగు ఆర్డీఓ వెంకటేష్,సివిల్ సప్లై డిఎం రాంపతి,డిసిఓ సర్దార్ సింగ్,ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో వెంకటాపురం మండల టాపర్ గా జి.లిఖిత



**వెంకటాపురం,ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం తెలంగాణ రాష్ట్రం బుధవారం విడుదల చేసిన 2025 సంవత్సరంలోని పదవ తరగతి ఫలితాలలో వెంకటాపురం జడ్పీహెచ్ఎస్ వెంకటాపురం పాఠశాలలో గుడిమెట్ల లిఖిత మండల టాపర్ గా నిలిచినట్లు హెచ్ఎం సత్యనారాయణ తెలిపారు.తెలుగు మీడియం నందు 34 కి 34 మంది పాస్ అయ్యారని,ఇంగ్లీష్ మీడియంలో 73 విద్యార్థులకు గాను 72 మంది విద్యార్థులు పాస్ అయ్యారని అన్నారు.జడ్పీఎస్ఎస్ ఆలుబాక పాఠశాల నుండి 22 మంది తెలుగు మీడియంలో 21రు ఉత్తీర్ణత సాధించారని,ఇంగ్లీష్ మీడియంలో పదిమందికి 10 మంది పాస్ అయ్యారని తెలిపారు.ఏహెచ్ఎస్ లక్ష్మీ నగర్ లో 39కి 39 మంది పాసయ్యారని,చిరతపల్లి-1 నుండి 39కి 38 మంది,ఏహెచ్ ఎస్ చిరుతపల్లి-2 పాఠశాలలో11 కి 11 మంది,కేజీబీవీ వెంకటాపురం పాఠశాల నుండి 32కు 32 మంది,భారతి స్కూల్ నుండి 15కు 15 మంది విద్యార్థులు పాసైనారని అన్నారు.మొత్తం మండల వ్యాప్తంగా 275 మంది విద్యార్థులకు గాను 272 మంది పాసై 98.9% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని,దీనిలో మండల టాపర్స్ గా జడ్పీఎస్ఎస్ వెంకటాపురం పాఠశాల నుండి జి.లిఖిత 570 మార్కులు, సిహెచ్.లక్ష్మీప్రసన్న 569 మార్కులు,ఎస్.శ్రీజల్ 569,టీ రోహిత్ 553 మార్కులు సాధించి మండల టాపర్స్ గా ఉత్తీర్ణత సాధించారని, అంతేకాక జెడ్పిహెచ్ఎస్ వెంకటాపురం పాఠశాల నుంచి 500 మార్కులు 26 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు.జెడ్పిఎస్ఎస్ ఆలుబాక పాఠశాల నుండి వర్షిని 537 మార్కులు,ఏ హెచ్ఎస్ లక్ష్మీనగరం నుంచి జి విశాల్ 513 మార్కులు,చిరుతపల్లి -1పాఠశాల నుండి పి.దీపిక 533 మార్కులు,ఏ హెచ్ ఎస్ చిరుతపల్లి-2 నుండి పి.శ్రీ విద్య 499 మార్కులు కేజీబీవీ పాఠశాల నుండి కే కావ్య 523 మార్కులు,భారతీ విద్యానికేతన్ స్కూల్ నుండి బి.పూజిత 549 మార్కులు సాధించి మండల్ టాపర్స్ గా జడ్పిహెచ్ఎస్ వెంకటాపురం పాఠశాల నుంచి అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవివి సత్యనారాయణ,ఉపాధ్యాయులు విద్యార్థులని,విద్యార్థుల తల్లిదండ్రులని అభినందించినారు.

# భూక్య రామకృష్ణ అందరికీ ఆదర్శంగా ప్రాయుడు..

## టీజిఎస్ ఆర్టీసి విభాగం నందు హెడ్ కానిస్టేబుల్ పదవీ విరమణ..




**పరకాల, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి)::** హనుమకొండ జిల్లా పరకాల డిపో పరిధిలో టీజిఎస్ ఆర్టీసి విజిలెన్స్ విభాగంలో సేవలు అందించిన హెడ్ కానిస్టేబుల్ భూక్య రామకృష్ణ బుధవారం పదవీ విరమణ చేశారు. ఈ కార్యక్రమం బుధవారం పరకాల డిపోలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విభాగాధికారులు, సహచరులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అన్ని విధాలా మానవీయ విలువలకు కట్టుబడి, నిష్టతో విధులు నిర్వహించిన భూక్య రామకృష్ణ అందరికీ ఆదర్శంగా నిలిచారని అధికారులు ప్రశంసించారు. పదవీ విరమణ అనంతరం ఆయన ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని అందరూ ఆకాంక్షించారు. పదవి విరమణ అనంతరం రామకృష్ణ పూర్తి సమయాన్ని తమ కుటుంబ సభ్యులతో గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల డిపో సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి ఫలితాల్లో సత్తా చాటిన కొడకండ్ల గురుకుల విద్యార్థినులు



**జనగామ (కొడకండ్ల) ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి) :** బుధవారం వెలువడిన పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో కొడకండ్ల గురుకుల విద్యార్థినులు తమ ప్రతిభను చాటుకున్నారు. 600 మార్కులకు గాను 583 మార్కులతో బి. నాగ వైష్ణవి ప్రథమ స్థానంలో, 581 మార్కులతో జే. శ్రీజ ద్వితీయ స్థానంలో, 579 మార్కులతో పి. మోక్షజ తృతీయ స్థానంలో నిలిచారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించటం తో పాటు, 64 మంది విద్యార్థులకు గాను 14 మంది విద్యార్థినులు 570 కి పైగా మార్కులు సాధించినారని ప్రిన్సిపల్ తమ్మి దిలీప్ కుమార్ తెలిపారు. ఇంతటి గొప్ప విజయానికి తోడ్పాటు అందించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, కృతజ్ఞతలు తెలిపారు.

# భారీ వర్షానికి నెలకోరిగిన చెట్లు వాహనదారులకు ఇబ్బంది

## స్పందించి గణపురం ఎస్సై రేఖ అశోక్



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 30:** ఘనుపూర్ మండల కేంద్రం లో సాయంత్రం కురిసిన ఈదురు గాలులు వర్షనికి ఘనపూర్ గ్రామం లో మెయిన్ రోడ్డు మొత్తం భారీ చెట్లు విరిగి అనేక చోట్ల రోడ్ల మీద పడి వాహనాలు అన్ని నిలిచిపోగా సమాచారం అందుకున్న ఘనపూర్ ఎస్సై రేక అశోక్ గారు తన సిబ్బంది వాహనా దరులతో కలిసి రోడ్ల మీద పడివున్న చెట్లను తొలిగించి ఘనపూర్ ములుగు రహదారి వాహనాలకు ఎలాంటి అంతరాయం లేకుండా చేశారు తొందరగా స్పందించినందుకు ఘనపూర్ ఎస్సై రేక అశోక్ గారికి వాహనదారులు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేసారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పీసీసీ సభ్యులు పెండెం రామానంద్

**నర్సంపేట, ప్రజాజ్యోతి**

నర్సంపేట శాసన సభ్యులు పెద్దలు శ్రీ దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణ కేంద్రానికి చెందిన విగ్నేశ్వర రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్,ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి అజ్మీర మేఘ్య నాయక్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, 13వ వార్డు ఇంచార్జ్ శ్రీరామోజు మురళి, బీరం భరత్ రెడ్డి, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, విగ్నేశ్వర రైతు సంఘం అధ్యక్షులు చిలువేరు కుమారస్వామి, విజ్ఞేశ్వర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి రేమిడి శ్రీనివాసరెడ్డి, ఇంచార్జ్ రాజా మల్లారెడ్డి, మేడబోయిన కుమార్, విగ్నేశ్వర రైతు సంఘం సభ్యులు, రైతులు, పాల్గొన్నారు.

